స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు    జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 80    సంచిక 2    9-1-2009    శుక్రవారం    16 పేజీలు    విడి ప్రతి : రూ. 5/-



• ఈ కార్డు ద్వారా జీవితాంతం కుటుంబసభ్యుల (నలుగురు) ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చులో 30% రాయితీ.
• ప్రభుత్వ ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు రిటైర్డ్ ఉద్యోగులకు రీయంబర్స్‌మెంట్ సదుపాయం.
SMILE 30% రాయితీ
రామేష్‌నగర్, నెల్లూరు. ఫోన్ : 0861-2330949, 2344693


a *** hotel with 5 star comforts
D.R. UTTHAMA HOTEL
Winner of Excellence Award 2004, 2005 & 2006
Nellore - 524 003. Ph: 0861 - 2317777

# ఎన్నికలకు అస్త్రశస్త్రాలను సిద్ధం చేసుకొంటున్న వైఎస్!



రాబోయే ఎన్నికలకు అన్ని రకాలుగా సిద్ధమౌతున్నాడు ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి. రాజకీయ రణతంత్రంలో తనకు సాటి రాగలవారు ఎవరూలేరన్న తీరులో సన్నాహాలు చేస్తున్నాడు. రేపు ఫిబ్రవరి మొదటివారంలో జరగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియగానే, పార్టీ వ్యవస్థ మొత్తం ఎన్నికల కదనరంగంలోకి దూకేయాలన్నది వైఎస్ లక్ష్యం. అందుకు కావల్సిన అస్త్ర శస్త్రాలన్నిటినీ సమకూర్చుకొంటున్నారు. వైఎస్ ఎన్నికల వ్యూహం ప్రధానంగా మూడు అంశాల ప్రాతిపదికన రూపు దిద్దుకొంటున్నది. మొదటిది, తాను గెలవడం, రెండవది తన పార్టీలోని సీనియర్లు, తెలంగాణావాదుల లెక్క సరిచూడడం, మూడవది తన స్వంత పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు పార్టీకి ద్రోహం చేయకుండా వెయ్యి కళ్లతో నిఘా వేయడం.

తెలుగుదేశం, టిఆర్ఎస్, సిపిఎం, సిపిఐ మహాకూటమిని ఎంత మాత్రం లెక్క చేయడం లేదు రాజశేఖరరెడ్డి. దీని వల్ల తెలంగాణాలో, ప్రజారాజ్యం వల్ల కోస్తాలో కాంగ్రెస్ నష్టపోతుందన్న వాదనను ఎంతమాత్రం పట్టించుకోవడం లేదు. ఆయన విశ్వాసానికి ప్రాతిపదిక ఏమిటో తెలియదు కానీ, రేపటి ఎన్నికలలో తాను గెలిచి తీరుతానన్న నమ్మకాన్ని తన ప్రతి అడుగులో వ్యక్తం చేస్తున్నాడు.

తాను గెలవడానికి, తన పథకాల పట్ల ప్రజలలో పెల్లుబుకుతున్న కృతజ్ఞత ఒక్కటి చాలన్నది ముఖ్యమంత్రి నిశ్చితాభిప్రాయం. ప్రజలలో ప్రతి ఒక్కరూ తన పథకాల వల్ల లబ్ధి పొందారని; మైనార్టీలు, బిసి వర్గాల వారికి కాలేజీ ఫీజుల రద్దు వల్ల ఒక్కొక్క కుటుంబం లక్షలలో ప్రయోజనం పొందిందని; రైతుల రుణమాఫీ కారణంగా తనను గ్రామీణ ప్రాంతాలలో దేముడితో సమానంగా ఆరాధిస్తున్నారని రాజశేఖరరెడ్డి భావిస్తున్నారు. తన పథకాల వల్ల ప్రయోజనం పొందిన వారిలో సగం మంది మాత్రమే తనకు ఓటు వేసినా సునాయాసంగా అధికార పీఠం చేతికందుతుందని నమ్ముతున్నారాయన.

తరువాయి 14వ పేజీలో

# మాగంటి బాబుకు మహాకోపం వచ్చింది!

**లంచాలు తినని మంత్రుల్లో బాబు ఒకరు. తన మంచితనమే అసమర్ధతగా పరిగణింపబడిందని బాధపడుతున్నారాయన.**

తన నియోజకవర్గానికి చెందిన జడ్పీటీసీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమిని కారణంగా చూపి తన చేత బలవంతంగా రాజీనామా చేయించడం పట్ల మాగంటి బాబు మహా కోపంగా వున్నాడు. పశ్చిమగోదావరి జిల్లాలోని నిఖార్సైన కాంగ్రెస్ నేతలలో బాబు ఒకడు. రాజకీయాలలో నీతి నిజాయితీలకు ప్రాధాన్యత ఇచ్చే అరుదైన వ్యక్తిత్వం కల్గినవాడు. ప్రస్తుత రాజకీయాలలో లంచాలు తినని మంత్రులను వేళ్ల మీద కూడా లెక్క పెట్టలేమన్నది నిజం. తన మంచితనమే తన అసమర్ధతగా పరిగణింపబడిందని బాధపడుతున్నాడిప్పుడు. జడ్పీటీసీ ఎన్నికలో ఓటమికి చాలా కారణాలున్నాయి. వాటిలో తన చేతిలో లేని అంశాలూ వున్నాయి. తెలంగాణా ఉపఎన్నికలలో చాలా మంది మంత్రులు తమ తమ ప్రాంతాలలో కాంగ్రెస్‌ను గెలిపించలేక చతికిలబడ్డారు. అరడజనుకు పైగా మంత్రులు అవినీతి మురుగు మడుగులో మునకలేసి పార్టీ పరువును బజారుకీడ్చారు. వారెవ్వరినీ ఏమీ అనని ముఖ్యమంత్రి తనను మాత్రం రాజీనామా చేయమనడం ఏమిటన్నది బాబు ప్రశ్న. తాను కమ్మ కులానికి చెందినవాడిని కావడం వల్లనే ముఖ్యమంత్రి అంత నిర్లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నాడని మదన పడుతున్నాడు. కాంగ్రెస్‌లో కొనసాగడానికి ఆయన మనసు అంగీకరించడం లేదని చెప్తున్నారు. అయితే తన తండ్రి కాలం నుంచి, అధికారంలో వున్నా లేకపోయినా కాంగ్రెస్ నిబద్ధత పాటించిన తాను, ఇతర పార్టీలకు వలస వెళ్లడం మంచిదా లేక రాజకీయ సన్యాసం మెరుగైనదా అని తన ఆంతరంగికులతో చర్చిస్తున్నాడు. మాగంటి బాబు ఒకవేళ తెలుగుదేశంలో చేరాలనే నిర్ణయం తీసుకొంటే, ఆయన్ను అనుసరించి పోవడానికి ఆరేడు మంది గోదావరి, కృష్ణా జిల్లాల ఎమ్మెల్యేలు సిద్ధంగా వున్నారని వినికిడి. ఈ వార్తలు బయటకు పొక్కగానే, బాబును బుజ్జగించడానికి కెవిపి రామచంద్రరావును నియోగించాడు ముఖ్యమంత్రి. మారెవ్వను వదిలించుకోవడం కోసమే నిన్ను బలి పెట్టాము తప్ప, నీ మీద కోపం కాదని నచ్చచెప్తున్నాడట కెవిపి. రేపటి ఎన్నికలలో లోకసభ స్థానం ఇస్తామని కూడా హామీ ఇస్తున్నారట. ఇటువంటి మాయల మరాఠీ మాటలు చెప్పి, మభ్యపెట్టడంలో కెవిపి ప్రావీణ్యం అపారం. అసలే అమాయకుడైన బాబు ఈ మాయకు లొంగుతాడో లేక మొండిగా తిరుగు బాటు చేస్తాడో చెప్పలేము.

భారతదేశంలో కెల్లా అతి తక్కువ ధర గ్యారంటీ !
నాజ్ బంగారం ప్రపంచములో ఎక్కడైనా మార్చుకునే గ్యారంటీ - 100%సర్టిఫైడ్916 KDM హాల్‌మార్క్ ఆభరణములు

Conceptual Designs by
Anita Jain
Gemologist & Fashion Designer
Presents
Diamonds & Ancient
Jewelry Exhibition.
On 17th, 18th, 19th Jan 2009.
At Hotel DR Utthama, Nellore.



నాజ్ డైమండ్స్, ఆన్షియంట్, డిజైనర్, విక్టోరియన్, కుచ్చా, బ్రైడల్, టెంపుల్, యాంటిక్, కుందన్ & సిగ్నేచర్ కలెక్షన్

naj DIAMONDS
Conceptual Designs by Anita Jain

న్యూ ఆంధ్రా జ్యూయలరి
నెల్లూరు

నాజ్ డైమండ్స్ 5C'S అంటే కట్,కలర్, క్లారిటీ,క్యారెట్,క్రెడిబిలిటీ కలిగినటువంటి IGI BELGIUM గ్యారంటీ కార్డుతో అందివ్వబడుతుంది.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన డీబియర్స్ (DTC sight Holders) నుంచి నేరుగా దిగుమతి చేసుకోబడిన అంతర్జాతీయ స్థాయి నాణ్యత కలిగినటువంటి వజ్రాలు ఇండియన్ డైమండ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో డిప్లమా పొందిన నాజ్ డైరెక్టర్ అనిత జైన్ చే పరిక్షించబడి ఆ తరువాతనే ఆభరణములో పొదగబడుతుంది.

॥ నాజ్ డైమండ్స్ 100% దోషము లేని వజ్రాలని నిరూపించబడినది.॥

Awards Winners : Indian Achievers Award for Quality Excellence on April 2007 at New Delhi , India.
International Achievers Award for Quality Excellence on October 2008 at Bangkok , Thailand.

# మహాకూటమి... మహాదడ పుట్టించే కూటమి!

రాష్ట్రంలో క్రొత్త పొత్తులు, కలయికలు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఎవరికి వారు కలసి వచ్చే పార్టీలతో కలసికట్టుగా విజయం సాధించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో తెలుగుదేశంపార్టీ సిపిఎం, సిపిఐలతో పొత్తు పెట్టుకొంది. తెరాసతో పొత్తుతో మహాకూటమిగా అవతరించనుంది. మహాకూటమిలోని మూడు పార్టీలు కలసి రాజకీయ సమ్మేళనం పేరుతో 8తేదీ సభ నిర్వహించాయి. ఈ సమావేశానికి కస్తూరిదేవి విద్యాలయ మైదానం వేదికయింది. తెలుగుదేశం పార్టీ సర్వాధినేత చంద్రబాబు నాయుడు, సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు

**నెల్లూరులో జరిగిన తెలుగుదేశం, సిపిఎం, సిపిఐ పార్టీల రాజకీయ సమ్మేళనంలో హుషారెత్తించిన నేతల ప్రసంగాలు.**

బివి.రాఘవులు, కె.నారాయణలు విచ్చేసి పార్టీ శ్రేణులను ఉత్సాహపరచి ఎన్నికలకు సమాయత్తం చేశారు. వీరి ముగ్గురి ప్రసంగాలు ప్రభుత్వంపై విమర్శలు, చెణుకులతో సాగాయి.

## విజయం మాదే!

నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో కలసికట్టుగా ఎన్నికల బరిలోకి దిగుతున్నందున ఇక తమ విజయాన్ని ఎవరూ ఆపలేరని, తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయడం, అధికారంలోకి రావడం తథ్యమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుంభకోణాల మయం. పేదలకు పథకాలంటూ ఆస్తులు పెంచుకొంటున్నారు తప్పితే నిజంగా పేదలకు ఒనగూడిందేమీ లేదు. పేదల బ్రతుకులు చితికిపోతున్నా, ధరలు పెరిగిపోతున్నా ప్రభుత్వంలోని పెద్దలు పట్టించుకోవడం లేదు. జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేస్తున్నారు. నరసాదేవి, సూరీడు, ఎలుగుబంటి సూర్యనారాయణ లాంటి వారు కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడుతున్నా వారిపై చర్యలు లేవు. దీనిపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. పత్రికల వారిపై దాడులు చేయిస్తున్నారంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

## శంకరగిరిమాన్యాలు పట్టించాలి

వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని శంకరగిరి మాన్యాలు పట్టించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బివి.రాఘవులు పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్యవాదానికి గులాంగిరి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించాలి. ప్రపంచమంతా ఛీ కొట్టే అమెరికాతో కేంద్ర ప్రభుత్వం చెట్టాపట్టాలేసుకొని తిరుగుతున్నదని, దీనిని సహించలేకే మద్దతు ఉపసంహరించాం. రాష్ట్ర ప్రభుత్వం పథకాల పేరుతో కోట్ల రూపాయలు దిగమ్రింగుతోంది. జలయజ్ఞం జలసమాధి అయింది. ఇందిరమ్మ ఇళ్లు పేదలను అప్పులపాలు చేస్తున్నాయి. భర్తలున్న భార్యలను పింఛను కోసం విధవలను చేసి ఆ సొమ్ము ద్రిగమింగుతున్నారు. వారి ఉసురు ఊరికేపోదు. తగిలి తీరుతుంది. వోక్స్ వ్యాగన్, నరసాదేవి, సూరీడు, ఎలుగుబంటి కుంభకోణం, తూర్పుగోదావరి జిల్లాలో ఇసుక కుంభకోణం వరకు కోట్లాది రూపాయలు ప్రజల సొత్తు తెగతింటున్నారు. దీనిపై ప్రశ్నిస్తే దేవుడి పాలన అంటారు. వర్షాలు నా వల్ల వచ్చాయంటావు, మరి తుఫానులు వచ్చి ప్రజల జీవితం అతలాకుతలం అయింది ఇది ఎవరి వల్ల మీ దేముడా... మా దేముడా చెప్పు. చెప్పుకొంటేనన్న పాపాలు పోతాయి అంటూ ముఖ్యమంత్రి వైఎస్‌పై విరుచుకపడ్డారు. సత్యం సంస్థ కుంభకోణంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి భూమి ఇవ్వని ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు కోట్ల విలువ చేసే భూమి హస్తంపై పలు సందేహాలున్నాయన్నారు.

## పేదలకు ఇంటిస్థలమివ్వరు!

మహాకూటమి ఏర్పాటుతో కాంగ్రెస్ పార్టీ ఆత్మహత్య చేసుకోవాలి. ఆ విధంగా కలసికట్టుగా కృషిచేయాలి, ఎన్నికలలో విజయం సాధించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ శ్రేణులకు పిలుపునిచ్చారు. పేదలకు జానెడు సెజ్‌ల పేరుతో కట్టబెడుతోందని విమర్శించారు. బ్రిటీష్ పాలకుల నుండి స్వాతంత్ర్య కోసం పోరాడినట్లు అవినీతి పాలనపైన, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అంతమొందించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. ఈ సందర్భంగా కార్యకర్తలు చంద్రబాబు, రాఘవులు, నారాయణలకు గజమాలవేసి విల్లంబులు అందించారు. చంద్రబాబు రాక ఆలస్యం అయినా గంటలతరబడి కార్యకర్తలు వేచి చూశారు.



సమ్మేళనంలో విల్లంబులు సంధిస్తున్న మహాకూటమి నాయకులు నారాయణ, చంద్రబాబు, రాఘవులు.



ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నెల్లూరుజిల్లా శాఖ రూపొందించిన డైరీని ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ రాంగోపాల్, ఎస్పీ మల్లారెడ్డి. మధ్యలో యూనియన్ నాయకులు మధు, గయాజ్, అల్లూరు రహీం.







# సర్వేపల్లి ఓటర్ల జాబితా గందరగోళమే!

అధికారుల తీరు వలన జిల్లాలో ఓటర్ల జాబితాలు గందరగోళంగా తయారౌతున్నాయి. ఒకటి రెండు పర్యాయాలు ఓటరు జాబితాలు సవరించినా, మార్పులు చేర్పులు-చేసినా తిరిగి పాత తప్పులే దొర్లడం, ఫోటోలు తారుమారు కావడం, పేర్లు అసలే వుండకపోవడం లాంటి వాటి వలన ఓటర్లు అయోమయానికి గురౌతున్నారు.

### జనం లబోదిబో

చివరి విడతగా మూడవ దఫా ఓటర్ల జాబితా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నా అందులోనూ పాత తప్పులే పునరావృతం అవుతుండడంతో ఓటర్లు తలపట్టుకొంటున్నారు. విలువైన ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఇంత తాపత్రాయపడుతున్నా అధికారుల తీరు వలన తలబొప్పి కడుతున్నాది తప్పితే సక్రమంగా జాబితా రూపుదిద్దుకోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా

తరువ 14వ పేజీలో



పిసిసి సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైన ఉడతా వెంకట్రావ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మాజీ కౌన్సిలర్ సుధాకర్, మాజీ జడ్పీఛైర్మన్ చెంచలబాబు, రఘు, మధు.

# అయోమయపరుస్తున్న మేకపాటి!

ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో అన్ని రాజకీయపక్షాలలో సందడి నెలకొని వుంటే ఉదయగిరిలో మాత్రం అందుకు భిన్నమైన వాతావరణం ఏర్పడి వుంది. దీనికి కారణం ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి చేస్తున్న ప్రకటనలే. పొంతనలేని వ్యాఖ్యలు, ప్రకటనలతో ఆయన కార్యకర్తలను గందరగోళపరుస్తున్నారు. మేకపాటి కుటుంబం రెండు దశాబ్దాలుగా ఉదయగిరిలో రాజకీయాలు చేస్తున్నది. ప్రస్తుతం నరసరావుపేట ఎమ్పీగా వున్న మేకపాటి రాజమోహన్‌రెడ్డి రాజకీయ ఆరంగేట్రం ఇక్కడ నుంచే జరిగింది. చంద్రశేఖర్‌రెడ్డి కూడా ప్రత్యక్ష రాజకీయాలలోకి ప్రవేశించి 1999 ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలైనా, 2004లో తిరిగి పోటీ చేసి విజయం సాధించారు.

### పోటీపై రోజుకొక మాటతో కార్యకర్తల్లో అసహనం

అప్పటి నుంచి ఉదయగిరి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి ప్రజల మనసులలో నిలిచిపోయారు. ఈ పరిస్థితులలో మేకపాటి సోదరుల స్వగ్రామమైన మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ రాజకీయాలకు కేంద్ర స్థానంగా వున్నది. ఈ మండలం నుంచే భారీ మెజార్టీ సాధించాడు చంద్రశేఖర్‌రెడ్డి. అలాంటిది నియోజక వర్గాల పునర్విభజనలో మర్రిపాడు మండలం ఆత్మకూరు నియోజకవర్గంలో కలిసింది. బంధుమిత్రులు అధికంగా వున్న ఎఎస్‌పేట, అనంతసాగరం, ఆత్మకూరు మండలాలు కొత్తగా వచ్చి చేరాయి. ఈ పరిస్థితులలో మేకపాటి ఈ దఫా ఎక్కడ నుంచి పోటీ చేస్తారనేది చర్చనీయాంశమైంది.

తరువ 14వ పేజీలో

# బాలికల హాస్టల్‌లో భయం... భయం!

ఉదయగిరి పట్టణం నడిబొడ్డున గల ఎస్సీ బాలికల వసతి గృహంలోని విద్యార్థినులు భయం గుప్పెట్లో కాలం వెళ్లదీస్తున్నారు. సరస్వతి నిలయాలుగా వుండాల్సిన వసతి గృహాలు ఇటీవల కాలంలో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. ఈ హాస్టల్‌లోనూ రాత్రి వేళల్లో అగంతకులు ప్రవేశించడంతో బాలికలు క్షణక్షణం భయపడుతూ వున్నారు.

### రక్షణేది?

నాగులబావి వీధిలో వున్న ఈ సాంఘిక సంక్షేమ వసతి గృహంలో అర్ధరాత్రి దాటిన తర్వాత బాలికలు నిద్రిస్తున్న సమయంలో ఇద్దరు వ్యక్తులు చొరబడి వారిపై అఘాయిత్యం చేయబోగా బాలికలు కేకలు వేయడంతో వారు పారిపోయారు. తిరిగి మరొకరోజా ఇలాంటి సంఘటనే జరగడంతో విద్యార్థినులు భయంతో వణికి పోతున్నారు. రాష్ట్రంలో పలుచోట్ల బాలికలపై హింసాత్మక సంఘటనలు జరుగుతున్న తరుణంలో వీరు

తరువ 14వ పేజీలో



నెల్లూరు దర్గామిట్టలో హారిక హోమ్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి. ప్రక్కన హారిక హోమ్స్ అధినేత శేఖర్‌రెడ్డి, డా॥రవికుమార్, కార్పొరేటర్ భానుశ్రీ, శ్రీనివాసులురెడ్డి.



రాజుపాళెంలోని బ్రహ్మయ్య ఇంజనీరింగ్ కాలేజిలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న చుక్కా కొండయ్య, ప్రక్కన కాలేజి ప్రిన్సిపాల్ ఎన్.ఆర్.ఎం.రెడ్డి, ఎ.ఓ.మల్లికార్జున.

# సిలబస్ కాకుండానే పరీక్షలు!

సిలబస్ పూర్తి కాకుండానే జిల్లాలోని పలు పాఠశాలల్లో చదివే విద్యార్థులు అర్ధసంవత్సరం పరీక్షలు వ్రాయాల్సిరావడంతో ఆవేదన చెందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా షుమారు 1.7 లక్షల మంది ఆరు నుంచి పదవ తరగతి చదివే విద్యార్థుల వరకు ఈ పరీక్షలు జరుగుతున్నాయి. వీరిలో ఆరవ తరగతి చదివే విద్యార్థులే 40వేలకు పైబడి వున్నారు. వీరితోపాటు కొత్తగా ప్రవేశపెట్టిన సిబిఎస్ఇ సిలబస్ ప్రకారం విద్యాభ్యాసం చేసేవారు మరో 13వేల మంది వరకు వున్నారు. స్టేట్ సిలబస్ విద్యార్థులకు గాని, సెంట్రల్ సిలబస్ చదివే విద్యార్థులకు గాని, సెప్టెంబర్ నెల వరకు పాఠ్యపుస్తకాలు పంపిణీ జరగలేదు. అలాంటిది అర్ధ

### విద్యార్థులకు ఎన్ని కష్టాలు?

సంవత్సరం పరీక్షలను మాత్రం అధికారులు టంచనుగా నిర్వహించడాన్ని పలువురు తప్పుబడుతున్నారు. జూన్ నెల నుంచి డిసెంబర్ నెల వరకు జరిగిన పాఠ్యాంశాల మీదనే ప్రశ్నా పత్రాలు తయారవుతున్నాయి. సిలబస్ కాకుండా ఎస్‌సిఆర్‌టి విధానంలో ప్రశ్నా పత్రాలు

తరువ 14వ పేజీలో

# స్వరం మార్చిన కొమ్మి!

బలమైన ఎమ్మెల్యేగా పేరు గడించిన ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మిలక్ష్మయ్యనాయుడు ఇటీవల తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఆ శ్రేణుల్లో నూతనోత్సాహం వచ్చింది. రానున్న ఎన్నికల్లో ఆత్మకూరు నుంచి తెలుగుదేశం తరుపున కొమ్మి తిరిగి విజయం సాధించడం ఖాయమని కార్యకర్తలు, కొమ్మి అభిమానులు భావిస్తున్నా లక్ష్మయ్యనాయుడి మాటల్లో మాత్రం విజయంపై విశ్వాసం వ్యక్తపరచకపోవడం పట్ల కార్యకర్తలు విస్మయం చెందుతున్నారు. బొల్లినేని కృష్ణయ్యపై పోటీ చేసినపుడు విజయం తనదేనని ఘంటాపథంగా చెప్పిన వాడు కొమ్మి. విజయం సాధించడంపై పొదలకూరులో రావుల అంకయ్యగౌడ్‌తో కొట్లాటకు దిగిన సం

### గెలుపు, ఓటములు సహజమేనని వ్యాఖ్య

గతి తెలిసిందే. ఒకసారి టిడిపి అభ్యర్థిగా, మరోసారి స్వతంత్ర అభ్యర్థిగా ఘన విజయం సాధించిన లక్ష్మయ్యనాయుడు టిడిపిలో తిరిగి చేరిన నేటి పరిస్థితులలో కొమ్మి లక్ష్మయ్య నాయుడు చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. గెలుపు ఓటమిలు ఎవరికైనా తప్పవు

తరువ 14వ పేజీలో



డివైఎస్ఎఫ్ నేతృత్వంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను నెల్లూరులో ఆవిష్కరిస్తున్న ఆ సమాఖ్య రాష్ట్ర సహాయకార్యదర్శి పులిమి శ్రీధర్. ప్రక్కన ఎస్ఎఫ్ఐ నాయకులు టి.వి.వి.ప్రసాద్, కెపెంచలనరసయ్య



నెల్లూరు సింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ సి.ఆర్.విశ్వేశ్వరరావు కుమారుడు సాయిశ్రీధర్, శ్రీవిద్యల వివాహం డిసెంబర్ 21తేది హైదరాబాద్‌లో జరిగింది. వధూవరులను రాష్ట్ర గవర్నర్ నారాయణ్‌దత్ తివారీ వచ్చి ఆశీర్వదించారు.

# ఆత్మకూరు డాక్టర్ అంతరంగం ఏమిటి!

## కొడుకులు చెరోపార్టీ; ప్రాక్టీస్‌తో డాక్టర్ బిజీ!



కాంగ్రెస్‌వాదిగా పేరు బడి, ఆత్మ కూరు ఎమ్మెల్యేగా పనిచేసిన డాక్టర్ సుందర రామిరెడ్డి తీరు అంతుదిక్క డం లేదని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. బొమ్మి రెడ్డి కుటుంబానికి రాజకీయ దీక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అనేది జగమెరిగిన సత్యం. అలాంటిది ఆయన కుటుం బంలో ప్రస్తుతం నెలకొన్న స్థితి కాంగ్రెస్ కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నది. సుందరరామిరెడ్డి రాజకీయాల్లో బాగా వెనుకబడిన పరిస్థితులలో ఆయన కుమారుడు రాఘవేంద్రరెడ్డి అనూహ్యంగా జిల్లా రాజకీయాలలో అడుగుపెట్టాడు. జడ్పీటిసీగా వున్న ఆయన అనూహ్యంగా ఎమ్మెల్సీగా ఎన్నికయ్యాడు. ఎన్నికలలో విజయం సాధించేందుకు సహకరించిన పార్టీలను కాదని కొత్తగా వచ్చిన ప్రజా రాజ్యం పార్టీలో చేరడంతో, విమర్శలు ఎదుర్కొన్నాడు. మరోవైపు సుందరామి రెడ్డి మరో కుమారుడు ఆత్మకూరులో సర్పంచ్‌గా వున్న డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో వుంటున్నా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టింది లేదు. అలాంటిది కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం రోజున పంచాయితీ బస్టాండులో షామియానాలు వేసి జనాన్ని సమీకరించి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిని, పార్టీని ఆకాశానికి ఎత్తివేశాడు. ఈ మాటలు విన్న ప్రజలు నోరెళ్ళ బెట్టారు. కొడుకులిద్దరూ చేరో పార్టీలో వుండగా సుందరరామిరెడ్డి మాత్రం తనకేమి పట్టనట్లు వైద్యవృత్తిలో క్షణం తీరిక లేకుండా గడిపేస్తున్నాడు. ఇలాంటి పరిస్థితులలో సుందరరామిరెడ్డిని నమ్ముకొని వున్న కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ వారు అయోమయానికి గురౌతున్నారు. ఎంఎల్‌సి రాఘవేంద్రరెడ్డి వెంట ఆత్మకూరు నియోజక వర్గంలో ద్వితీయశ్రేణి నేతలెవరూ నడవడం లేదు. కొత్తగా రాజకీయాలలోకి వచ్చి ప్రజారాజ్యంలో చేరిన తూమాటి శశిధర్‌రెడ్డి మాత్రం నాలుగు రూపాయలు ఖర్చు చేస్తూ కార్యక్రమాలు చేపడుతున్నాడు. మొత్తం మీద బొమ్మిరెడ్డి వర్గీయులు ఈదఫా ఎన్నికలలో తమ పరిస్థితి ఏమిటా అని తలలు పట్టుకొని వున్నారు.

# బుచ్చిలో రాజకీయ సందడి!

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బుచ్చిరెడ్డిపాళెంలో రాజకీయసందడి నెలకొనింది. వివిధ రాజకీయపార్టీలకు చెందినవారు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్యక్రమాలను చేపడుతున్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో 15 పంచాయితీలు వుండగా వీటిలో 8 పంచాయితీలు అల్లూరు నియోజకవర్గంలో, మరో 7 పంచాయితీలు కోవూరు నియోజక వర్గంలో వుండేవి. నియోజక వర్గాల పునర్విభజనలో ఈ మొత్తం 15 కోవూరు నియోజకవర్గంలో కలసిపోయాయి. ప్రస్తుతం మండలంలో తెలుగుదేశం, కాంగ్రెస్‌పార్టీలు నువ్వానేనా అనే రీతిలో బలాబలాలను కల్గివుండగా, సిపిఎం పార్టీ దామరమడుగు, పెనుబల్లి, బుచ్చి పట్టణంతోపాటు శివారు ప్రాంతంలో బలంగా వుంది. బిజెపి పరిస్థితి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా వుంది. ఇప్పటికే తెలుగుదేశం

### ముఖ్యనేతలతో ప్రసన్న పోలంరెడ్డి మంతనాలు

పార్టీ తరుపున కోవూరు నియోజక అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గతంలో అల్లూరు నియోజకవర్గంలో వుండి, ఇప్పుడు కొత్తగా కోవూరులో నియోజకవర్గంలో కలసిన పంచాయితీలలో పరిచయ కార్యక్రమం నిర్వహించి ఎన్నికలకు సిద్ధమవుతున్నాడు. పట్టణంలో మెరికల్లాంటి నాయ కులైన గోవర్ధన్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, చీమల రమేష్, నందకుమార్, కావలి వెంకటేశ్వర్లు, గంటా నరసింహులు తదితరులు పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో పరిస్థితి కొంత భిన్నంగా వుంది. నిన్న మొన్నటి దాకా విష్ణువర్ధన్‌రెడ్డితో తిరిగిన నాయకులకు ఒక్కసారిగా పోలంరెడ్డి శ్రీనివాసులరెడ్డితో తిరగాల్సిరావడం కొంత ఇబ్బందికరంగా పరిణమిస్తున్నది. సమన్వయం లేకుండా వర్గాలుగా విడిపోయి వున్న కాంగ్రెస్ నాయకులను ఏకం చేసేందుకు పాట్లుపడుతున్నారు.


విజన్, విప్లవం, విధానాల కలయిక విజయానికి ప్రతీక






తెలుగుదేశం, సి.పి.యం, మరియు సి.పి.ఐ పార్టీలు 08.1.2009 గురువారం శ్రీ కస్తూరిదేవి హైస్కూలు ప్రాంగణం నందు సంయుక్తంగా నిర్వహించిన రాజకీయ సమ్మేళనంకు విచ్చేసిన రాష్ట్ర నాయకులు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు

సి.పి.ఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పొలిట్ బ్యూరో సభ్యులు గౌ॥ కామ్రేడ్ బి.వి.రాఘవులు గారు

సి.పి.ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌ॥ కామ్రేడ్ కె.నారాయణ గారు

మరియు తెలుగుదేశం, సి.పి.ఎం మరియు సి.పి.ఐ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మా హృదయ పూర్వక కృతజ్ఞతాభివందనములు.

టి.పి.గూడూరు మండలం, కోడూరు బీచ్ (వేళాంగిణి చర్చి) నందు జరిగిన జిల్లా తెలుగుదేశం పార్టీ మత్స్యకారుల సదస్సుకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ మా ధన్యవాదములు.

నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలు ప్రతిఒక్కరి జీవితాలలో వెలుగు నింపాలని, ప్రతి యింటా ఆనందం వెల్లివిరియాలని కోరుకొంటూ...

తెలుగుదేశం పార్టీ
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా



నెల్లూరు వేదాయపాళెంలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహావిష్కరణ సభలో చిరంజీవి.



సూళ్లూరుపేట సభలో మాట్లాడుతున్న చిరంజీవి.



పొదలకూరు సభకు ఓమోస్తరుగా హాజరైన అభిమానులు.




నెల్లూరు బహిరంగసభలో మాట్లాడుతున్న చిరంజీవి.

# నెల్లూరు రక్తం నాలో ప్రవహిస్తుంది!

## వీఆర్‌సి బహిరంగ సభలో ఉద్వేగంగా మాట్లాడిన చిరంజీవి

5వ తేది రాత్రి నెల్లూరు వీఆర్‌సి కాలేజి గ్రౌండ్‌లో ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి సభ బ్రహ్మాండంగా జరిగిందనాలి. గ్రౌండ్‌లో బారికేడ్ల వంటి ప్రత్యేక ఏర్పాట్లు లేకపోయినా గ్రౌండ్ కిటకిటలాడి జనం గాంధీబొమ్మ వరకు నిలబడిపోయారు. గ్రౌండ్ పట్టపగల్లా నియాన్ లైట్లు, మంచి మైకులతో అందరికీ చిరంజీవి ఉపన్యాసం వినబడేలా ఆనం వెంకటరమణారెడ్డి ఘనమైన ఏర్పాట్లు చేశాడు. ముందు నాగబాబు, ఆతర్వాత డాక్టర్ మిత్రా మాట్లాడాక తొమ్మిది గంటలకు మైకు అందు కొన్న చిరంజీవి ఏమని చెప్పను... ఎలా చెప్పను ఈ జనాన్ని చూస్తే మనసు పులకిస్తుంది. మాటలు రావడంలేదు. మా అమ్మది నెల్లూరు; నెల్లూరు రక్తం నాలో ప్రవహిస్తుంది. మీ అందరికీ శిరసువంచి నమ స్కరిస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు, ఆదర్శ రాజ కీయ నేత పుచ్చలపల్లి సుం దరయ్యది నెల్లూరు. నెల్లూరు మొలగొలుకులు తిని పెరిగిన శరీరం నాది. రోడ్‌షోలను ప్రభుత్వం ఆపే సిందని బాధపడ్డాను. నెల్లూరు బహిరంగసభ చూశాక ఆ బాధ పోయింది. ఈ సభ నాకు ఎంతో శక్తినిచ్చింది. 60 ఏళ్లుగా అధికారంలో వున్నవాళ్ల ఏం సాధించారు. వాళ్ల ఎదగడం తప్ప. అవినీతి వ్యవస్థీకృతమయ్యింది. దాన్ని పెకిలించాలి. అది యువత తోనే సాధ్యం. ప్రజారాజ్యం యువకులతో ఆ పని చేయిస్తుంది. రాజకీయాలు ఒకరి గుత్త సొత్తు కాదు. ఎవరితో ప్రజలు వుండేది ఈసారి ఎన్నికల్లో తేలిపోతుంది. వారికి ధన, కండ, రౌడీ బలముంటే మాకు ప్రజాబలముంది. ప్రజారాజ్యం పార్టీ మహిళా పక్షపాతి. మా అమ్మ పుట్టిన జిల్లాలో మహిళల కోసం వందతో వంటింటి సరుకు పథకాన్ని



కసుమూరు మస్తానయ్య దర్గాలో చాదర్‌తో చిరంజీవి.

ప్రకటిస్తున్నాను. తెల్లకార్డు కల్గిన వాళ్లకు వంద రూపాయలకు 25 కిలోల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ నూనె, అరకిలో చింత పండు, కిలో ఉప్పు ప్రజా రాజ్యం అధికారంలోకి రాగానే ఇస్తాం. దీనితో ప్రజల ఆకలి సమస్య తీరుతుందని చిరం జీవి ప్రకటించారు. అమ్మ పుట్టిన గడ్డ మీద చెబు తున్నాను. ఇక్కడ రాజకీ యం ఒకరి చేతుల్లోనే వుంది. వారు ఎమ్పీ టీసిలు, జడ్పీటీసిలు, మేయర్లు ఏ పదవిలో వున్నా మహిళలను ఇబ్బంది పెడుతు న్నారు. అది ఇక సాగ దని పరోక్షంగా ఆనం కుటుంబాన్ని వుద్దేశించి అన్నారు. 22 ఏళ్లు ఎమ్మెల్యే: ఒక్క రోజు కూడా అసెంబ్లీకి వెళ్లకుండా వుండని స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నానని చిరంజీవి చెప్పుకొన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించే మేనిఫెస్టోనే ప్రజారాజ్యం మేనిఫెస్టో అని చిరంజీవి స్పష్టం చేశారు. 40 నిమిషాలపాటు ఈ సభలో చిరంజీవి మాట్లా డారు.

# పొంగిపొర్లిన అభిమానం

## అయ్యప్పగుడి నుంచి వీఆర్‌సి వరకు రోడ్డుప్రక్క బారులు తీరిన జనం.

ప్రజారాజ్యం పార్టీ స్థాపించిన తర్వాత తొలిసారిగా నెల్లూరు జిల్లాకు వచ్చిన చిరంజీవికి జిల్లాలోని అన్ని ప్రాంతాలకంటే నగర ప్రజలే ఘన స్వాగతం పలికారని చెప్పొచ్చు. 5వ తేది సాయంత్రం ముత్తుకూరు సభలో మాట్లాడి రాత్రి 7.10 ప్రాంతంలో నగరంలోనికి ప్రవేశించిన చిరంజీవికి హరనాథపురం వద్ద రోడ్డు మీద వందల సంఖ్యలో గుమికూడిన మహిళలు, విద్యార్థులు కేరింతలతో స్వాగతం పలికారు. మినీ బైపాస్‌రోడ్డు గుండా 7.30 ప్రాం తంలో అయ్యప్పగుడి సెంటర్ చేరిన చిరంజీవి రోడ్డుకు ఇరు వైపులా చేరిన జనాన్ని చూసి ముకుళిత హస్తాలతో నమస్క రించారు. 7.40గంటలకు వేదాయపాళెం సెంటర్ వద్ద స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన చిరంజీవి ఆయనకు తనదైన స్టైల్‌లో సెల్యూట్ చేశారు. రోడ్‌షోపై ఆంక్షలు వుండడంతో ఈ సెంటర్‌లో ఆయన మాట్లాడలేదు. దీంతో అక్కడ గుమిగూడిన జనం చిరంజీవి జిందాబాద్ అంటూ పెద్ద పెట్టున నినదించారు. అక్కడ నుంచి చిరంజీవి ప్రజా అంకిత యాత్ర ప్రత్యేక వాహనం జనంలో కదలడం కష్టమైపోయింది. వేదాయపాళెం మెయిన్ సెంటర్, నిప్పో, కరంటాఫీస్, వెంకటరమణా థియేటర్ వద్ద పెద్ద సంఖ్యలో ప్రజలు ఆయన కోసం రోడ్డుపై అడ్డంగా నిలబడిపోయారు. పోలీసులు ఓ పథకం ప్రకారం అంబేద్కర్ భవన్ నుంచి ఆయన్ను పొదలకూరు రోడ్డు వైపుకు మళ్లించారు. మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహం వద్ద ఆయన రథం వచ్చే సరికి బొల్లినేని సెంటర్‌లో నిలబడి వున్న జనం పరిగెడుతూ వచ్చి కేరింతలు కొట్టారు. ఫత్తే ఖాన్‌పేట సెంటర్‌లో పెద్దసంఖ్యలో మహిళలు ఆయన కోసం నిలబడి వుండడం కనిపించింది. అక్కన్నవారివీధిలో గతంలో నివసించిన గృహం వైపు చిరంజీవి కొన్ని సెకన్లు దృష్టి సారించారు. ఆర్టీసి బస్టాండ్, మద్రాస్ బస్టాండ్‌ల నుంచి

తొరవ 14వ పేజీలో

# వీఆర్‌సిని గబ్బు పట్టించారు!

## నాగబాబు ఆవేదన!

ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి 5వ తేది వీఆర్‌సి గ్రౌండ్‌లో పాల్గొన్న బహిరంగ సభలో ఆయన సోదరుడు నాగబాబు ముచ్చటగా మూడు మాటలు మాట్లాడినా అవి జనాన్ని విశేషంగా ఆకర్షించాయి. నలుపు రంగు దుస్తులతో ప్రత్యేకంగా కనిపించిన నాగబాబు మాట్లాడుతూ ఇదే వీఆర్ కాలేజిలో నేను డిగ్రీ చదువుకొన్నాను, లా కాలేజీలో లా చదివాను. అన్నయ్య(చిరంజీవి) మోటారు సైకి ల్‌పై నన్ను కాలేజిలో వదలి వెళ్లేవాడు. నేను చదువుకొనే రోజుల్లో వీఆర్‌సి ఐదువేల మంది విద్యార్థులతో కళకళలాడేది. నేడు ల్యాబ్ కూడా దెబ్బతిని వెలవెలపోతుందని విన్నాను. ఈ దుస్థితికి కారణమెవరు అని గట్టిగా నొక్కి చెప్పగానే చప్పట్లు మార్మో గాయి. ప్రజారాజ్యం పార్టీ అధికారంలోకి వస్తే వీఆర్‌సికి పూర్వవైభవం తెస్తామన్నారు.

రోడ్‌షోలపై అనేక ఆంక్షలు విధించిన నెల్లూరు పోలీసులకు ఐరన్‌ఓర్ లారీల కింద నలిగిపోయిన వందల మంది అభాగ్యులు గుర్తుకురారు. ఆ లారీలను నియంత్రించే నియమనిబంధనలు రూపొందించమని పోలీసు అధికారు లను నాగబాబు ఎద్దేవా చేశారు.

# యూనివర్శిటీ స్థలం మార్పు!

## జడ్పీ ఛైర్మన్ భూముల విలువ పెరగడం కోసమా?

నెల్లూరులో ఏర్పాటుకానున్న విక్రమ సింహపురి యూనివర్సిటీ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. తొలుత నిర్ణయించిన భూములలో కాకుండా వేరే ప్రాంతంలో యూనివర్శిటీ నిర్మాణానికి భూమి కేటాయింపు కూడా జరిగిపోయింది. జడ్పీఛైర్మన్ భూములకు విలువ పెంచాలన్న వుద్దేశంతో యూనివర్శిటీ నిర్మించే స్థలాన్ని



మార్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డి మూడు నెలల క్రితం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా యూనివర్శిటీ నిర్మాణం గురించి ఆరా తీశారు. దీంతో జిల్లా కలెక్టర్, రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి భూముల కొరత గురించి సిఎంకు వివరించారు.

తొలుత నిర్ణయించిన ప్రాంతంలో భూములు నిర్మాణానికి అనుకూలంగా లేవని ఆమంచర్ల సమీపంలో దాదాపు 300 ఎకరాల భూములున్నాయని, ఇక్కడ నిర్మిస్తే అనుకూలంగా వుంటుందని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. ఏదో ఒక ప్రాంతంలో యూనివర్శిటీ నిర్మాణం తొందరగా జరిగేటట్లు చూడాలని కలెక్టర్‌ను ఆదేశించి వెళ్లారు. ఇంకేముంది ముఖ్యమంత్రి ఆదేశాలు అందుకున్న అధికారయంత్రాంగం చకచకా భూములు కేటాయింపు జరిపేశారు. వెంకటాచలం మండలంలోని కాకుటూరు సమీపంలో యూనివర్శిటీ నిర్మాణానికి అధికార యంత్రాంగం 70 ఎకరాలు సేకరించింది. ఇందులో 40 ఎకరాలు ప్రభుత్వ భూమికాగా, మిగిలిన 30 ఎకరాలు పట్టాభూములు.

అయితే యూనివర్శిటీ ఏర్పాటుకు విశాలమైన ప్రాంతం అవసరం అయినందున మరిన్ని భూములు కావాలని యూనివర్శిటీ అధికారులు ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. జిల్లా పరిషత్ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఆమంచర్ల సమీపంలో దాదాపు మూడు వందల ఎకరాలు స్వంత భూములున్నాయి. వీటి విలువ పెరగను ఆయన మంత్రి రామనారాయణరెడ్డి ద్వారా జిల్లా కలెక్టర్‌పై ఒత్తిడి తెచ్చి తన భూముల సమీప ప్రాంతంలోనే యూనివర్సిటీ స్థలాన్ని ఎంపిక చేయించారు.

# స్వతంత్ర పార్కులో నానా గలీజు పనులు!



స్వతంత్ర పార్కులో చీకటి కార్యకలాపాలకు అనువుగా చెట్ల గుబురు.

నగరం నడిబొడ్డులో వుండే స్వతంత్ర పార్కు చీకటి కార్యకలాపాలకు నిలయంగా మారింది. మిగతా పార్కులు ఆలనాపాలనా లేక పాడుబడిపోయి వున్న సమయంలోనూ ఈ పార్కు మాత్రం నిత్యం జనంతో కిటకిటలాడుతుండేది. ఇటీవల ఈ పార్కును అభివృద్ధి పరచడంతోపాటు ఇక్కడ ఒక సమ్మర్ స్టోరేజి ట్యాంకును నిర్మిస్తున్నారు. రాజకీయ చైతన్యంకల్గినవారు, రకరకాల అంశాలపై ఢిల్లీ నుంచి గల్లీ దాకా మాట్లాడకలిగే వారంతా సాయంత్రమైతే ఇక్కడ చేరి పొద్దుపుచ్చుతుంటారు. పిల్లలు ఆటలాడుకొనేందుకు కొన్ని పరికరాలను ఈపార్కులో ఏర్పాటుచేశారు. ఇటీవలకాలంలో స్వతంత్ర పార్కులో చీకటి కార్యకలాపాలు జోరుగా సాగు

### తగ్గిన సందర్శకులు

తున్నాయని పార్కుకు వచ్చేవాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కులోపల సరిగా లైట్లు లేకపోవడంతో గుబురుగా పెరిగిన చెట్ల వెనుక వ్యభిచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. వ్యభిచారిణులు, వారి కోసం వచ్చే విటులు, గంజాయి దమ్ములాగే వాళ్లు, కొజ్జాలంతా ఇక్కడే చేరి అరుపులు కేకలు పెడుతుండడంతో పార్కుకు రావాలంటేనే జనాలు హడలిపోతున్నారు. మహిళలు, పిల్లలను తీసుకొని కాసేపు సేద తీరాలని వచ్చేవారు వీటి వల్ల ఇటు రావడం మానుకొంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు పార్కు వాతావరణం దెబ్బతినకుండా అసాంఘిక / కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.



# హైవేపై యధేచ్ఛగా ఆటోలు!

జాతీయ రహదారులపై ఆటోలు ప్రయాణించడంపై ఇటీవలకాలంలో కోర్టులు నిషేధాజ్ఞలు విధించినా, నెల్లూరు గుండా సాగే జాతీయ రహదారులపై ఇవి నడుస్తూనే వున్నాయి. వచ్చీ రాని డ్రైవింగ్‌తో స్టీరింగ్ పడుతున్న యువకులు పెద్ద సంఖ్యలో ప్రయాణీకులను తమ ఆటోల్లో ఎక్కించుకొని యాక్సిడెంట్లు చేస్తున్నారు. జిల్లాలో

### పట్టించుకోని రవాణా, పోలీసు అధికారులు

సాగే ఐదవ నెంబర్ జాతీయ రహదారిపై ప్రతిరోజు నాలుగు వేల ఆటోలు తిరుగుతున్నట్లు అంచనా. వాస్తవానికి ఆటోలు ఆర్‌అండ్‌బి రోడ్లపైనే తిరగాలి. నిబంధనలు పాటించకుండా ఆటోలు తిరిగిన మూలంగా ఈ యేడాది జిల్లాలో 123 ఆటో ప్రమాదాలు జరిగి 79 మంది మృతి చెందారు. నలుగురు వెళ్లాల్సిన ఆటోలో పది నుంచి 15 మంది వరకు ప్రయాణీకులను ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రాణనష్టం అధికంగా వుంటుంది. ఇటీవల చిట్టేడు సమీపంలో జాతీయ రహదారిపై వెళ్తున్న ఆటోను లారీ ఢీ కొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పదిమంది మృతి చెందారు. నగరంలోని కొన్ని స్కూళ్లకు విద్యార్థులను తరలించే ఆటోలు కిటకిటలాడుతూ తమ ముందు నుంచే పోతున్నా అడిగే పోలీసు, రవాణా శాఖాధికారి లేకుండా పోతున్నారు. పోలీసులు ఏదైనా ఆటో ప్రమాదం జరిగినప్పుడు రెండు మూడు రోజులు హడావుడి చేయడం మినహా ఏ విషయాన్ని పట్టించుకోవడం లేదు. పోలీసులు, రవాణా శాఖాధికారులు కఠిన చర్యలు తీసుకొంటే ఐదవ నెంబర్ జాతీయ రహదారిపై ఆటోలు నడవవు.





ఏ దేశ మేగినా ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని, 'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల సాంప్రదాయం

పాఠకులకు ప్రత్యేక కానుక

డెబ్బయ్ తొమ్మిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో ప్రత్యేక కానుకగా "సెల్లో" హాట్ పాట్ అందిస్తున్నాము.

1-12-2008 నుండి 31-3-2009 కాలంలో చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

సంవత్సర చందా రూ.200/- జీవిత చందా రూ.1000/-

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు స్కీమ్ కాలపరిమితి ముగిసేలోగా మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

జమీన్‌రైతు

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 0861-2327354

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

# నెల్లూరులో వాసన్ ఐ కేర్ హాస్పిటల్!

సర్వేంద్రియానాం నయనం ప్రధానం. శరీరంలోని అన్ని అవయాల్లో కెల్లా ప్రధానమైనవి కళ్లు. కంటికి సంబంధించిన సమస్యలు, కంటి జబ్బులను నివారించేందుకు, నయం చేసేందుకు దేశ వ్యాప్తంగా ఎన్నో కంటి ఆసుపత్రులు, కంటి డాక్టర్లు వున్నా వాసన్ కేర్ హాస్పిటల్స్ మాత్రం ఒక ప్రత్యేకతను సంతరించుకొన్నాయి. వాసన్ హెల్త్ కేర్ క్రింద నాలుగు ప్రత్యేక



విభాగాలు దేశ వ్యాప్తంగా పలు కేంద్రాలలో వైద్య సేవలు అందిస్తున్నాయి. వాసన్ ఐ కేర్ హాస్పిటల్స్, వాసన్ మెడికల్ హాల్స్, వాసన్ మెడికల్ సెంటర్స్, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఇందులో ప్రధానమైనవి. కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్ర రాష్ట్రాలలో కంటి ఆసుపత్రులను ఏర్పాటుచేసి, అంతర్జాతీయస్థాయి వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన సంస్థ ఇది. ఐ కేర్‌లో 60 సంవత్సరాల అనుభవం కల్గిన వాసన్ హెల్త్ కేర్ గ్రూపు సంస్థ దక్షిణ భారతదేశంలో 30కి పైగా హాస్పిటల్స్‌ని నిర్వహించడం వారి వైద్య సేవలపై ప్రజల్లో గల నమ్మకానికి నిదర్శనం. అంతటి పేరు ప్రఖ్యాతులు గల వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఇప్పుడు నెల్లూరులో ఏర్పాటు చేయబడింది. బృందావనంలో నూతనంగా ఏర్పడిన ఈ వాసన్ ఐ కేర్ హాస్పిటల్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కంటి వైద్య సేవలు అందించనున్నట్లు డైరెక్టర్ డాక్టర్ పి.ఎ.ఉన్ని చెప్పున్నారు. కాటరాక్ట్ పేషేంట్లకు అడ్వాన్సుడ్ ఫ్యాకోసర్జరీ, గ్లాకోమా, డయాబెటిక్ రెటినోపతి, రిఫ్రాక్టివ్ సర్జరీతోపాటు కళ్లజోడు పెట్టుకొనే అవసరం, కాంటాక్ట్ లెన్సులు అమర్చుకొనే అవసరం లేకుండా చేసే అత్యాధునిక జియోస్టిక్స్ లేజర్ చికిత్సలు ఇక్కడ అందుబాటులో వున్నాయి. వీటితోపాటు చిన్నపిల్లలకు ప్రత్యేకంగా పిడియాట్రిక్ క్లినిక్, కాంటాక్ట్ లెన్స్ క్లినిక్, కంప్యూటర్ విజన్ సింద్రోమ్ క్లినిక్, స్క్వింట్ క్లినిక్, ఆర్థాపిటిక్స్ స్పెషాలిటీ క్లినిక్, ఆప్టికల్స్, ఫార్మసి, సికె ప్రొసీజర్, కెరటోకానస్ చికిత్సలు చేస్తారు. ఈ హాస్పిటల్‌లో ఇప్పటికే కంటివైద్యంలో పేరొందిన వైద్యులు డాక్టర్ శిరీష శైలజ, డాక్టర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సురేష్, డాక్టర్ రవికుమార్, చెన్నైకి చెందిన డాక్టర్ ప్రేమ్‌రాజ్‌లు వైద్యసేవలు అందించనున్నారు.

# సుస్వరలక్ష్మి... దుర్భా రాజ్యలక్ష్మి!

సింహపురి సంగీత వనంలో విరిసిన మరో ఆమని ఆమె... సంగీత గగనాన ఉదయించిన ఉదయచంద్రిక ఆమె. స్వరం విప్పితే ఝుమ్మని వచ్చే నాదం పండిత పామరుల్ని సైతం పరవశింపజేస్తుంది. ఆ గొంతుక నుండి వీనులవిందైన సంగీతం జలపాతంలా, జాలువారుతూ మనసుల్ని రసరాగ రంజితం చేసే సరిగమల మధురిమలు ఒలుకుతాయి. రాగాల సిగలో సిరిమల్లె దుర్భా రాజ్యలక్ష్మి. కర్నాటక సంగీత ప్రియులకు ఈమె పేరు సుపరిచితం. ఎలాంటి రాగాన్నైనా అలవోకగా పలికించే కమ్మని కంఠసర్వం ఆమెకు దేవుడిచ్చిన వరం. ఏ రాగ తరంగాన్ని అందుకొన్నా, ఏ పాట కొనగోటిని మీటినా, ఏ భక్తితత్వాన్ని ఆలపించినా శృతి, లయ, తాళాలతో రాగయుక్తంగా పాడడం ఆమె సంగీత జ్ఞానానికి తార్కాణం. కర్నాటక సంగీత విద్వాంసురాలుగా అంతటి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన రాజ్యలక్ష్మి నెల్లూరులోని మర్మావుల వసుంధరాదేవి, రామయ్య దంపతులకు జన్మించారు. సంగీత జ్ఞానం కల్గిన ఆమెకు తల్లి తొలి గురువైంది. ఓనమాలు తల్లి వసుంధర వద్దే దిద్దుకొన్నారు. చిన్నప్పటి నుంచి సంగీతం పైగల మక్కువ ఆమెను అందులో డిప్లమో చేసే స్థాయికి తీసుకెళ్లింది. అమ్మ వద్ద నుంచి సంగీత వారసత్వాన్ని పుణికిపుచ్చుకొన్న రాజ్యలక్ష్మి పాఠశాల స్థాయిలో ఎబిఎం స్కూల్లో టీచరైన సుశీలమ్మ వద్ద, ఆటు తర్వాత తండ్రి ఉద్యోగరీత్యా నాగార్జునసాగర్‌కు బదిలీ కావడంతో అక్కడ ప్రసాదరావు వద్ద, ప్రముఖ సంగీత విద్వాంసులు బంధ్లమూడి రామనాథశర్మ వద్ద శిష్యరికం చేశారు. గురువుల శిక్షణతో ఆమె లలిత సంగీతం, అన్నమాచార్యుల సంకీర్తనలు, త్యాగరాజ కృతులు గానం చేయడంతోపాటు కమ్మని కంఠంతో కర్నాటక



కచ్చేరి చేస్తున్న రాజ్యలక్ష్మి

సంగీతాన్ని అలవోకగా పాడడంలో మరిన్ని మెళకువలు నేర్చుకొని సుస్వర గానానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచారు. నెల్లూరుకు చెందిన మరో సంగీత విద్వాంసులు సురేష్‌రావు, కొమండూరి శేషాద్రి వద్ద మనోధర్మ సంగీతంలో మెళకువలు తెలుసుకొని రాగాలాపన, స్వరకీర్తనలను ఔపోసన పట్టారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి బిఎస్సీ పట్టా పొందిన రాజ్యలక్ష్మి శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి కర్నాటక గాత్ర సంగీతంలో డిప్లమోను డిస్టింక్షన్‌తో పూర్తి చేశారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేసేటప్పుడే తన కోయిల గానంతో పలు అవార్డులు, బహుమతులు సాధించిన ఆమె 1982లో దీక్షాటన పూర్వక త్యాగరాజస్వరజోత్సవాల సందర్భంగా టౌన్‌హాల్లో తొలి కచ్చేరి చేసిన ఆమె సంగీతం ప్రవాహం గంగాఝురిలా సాగుతూ ప్రముఖుల ప్రశంసలు అందుకొంటున్నది. ప్రఖ్యాత సినీదర్శకుడు, పౌరాణికబ్రహ్మ కమలాకర కామేశ్వరరావు, గీత రచయిత సి.నారాయణరెడ్డి ఆమెను సుస్వరలక్ష్మిగా అభినందించారు.

కళాంజలి సంస్థ నుంచి సంగీత మణి బిరుదును అందుకొన్న రాజలక్ష్మి ఎన్నో సంస్థలు, ఉత్సవాల్లో కచ్చేరీలు చేసినా ఇటీవల విజయనగరంలో ప్రతిష్టాత్మకమైన మద్రాసు తెలుగు అకాడమీ, భరత్ కల్చరల్ ఇంటిగ్రేటెడ్ కమిటీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో కచ్చేరి చేయడం ఓ మధురానుభూతిని మిగిల్చిందంటున్నారు. ఆమె భవిష్యత్తులో మరింతగా కచ్చేరీలు నిర్వహించి సింహపురి కీర్తిపతాకను దశదిశలా ఇనుమడింపజేయాలని ఆశిద్దాం.




## ప్రథమ వర్ధంతి

మా ఇంటి దీపం,
ప్రేమానురాగాలు పంచిన అమృతమూర్తి
శ్రీమతి మారంరెడ్డి ఇందిరమ్మగారు
స్వర్గస్తులై 13-01-2009 నాటికి సంవత్సరం గడుస్తుంది
వారిని సంస్మరించుకొంటూ...
ప్రథమ వర్ధంతి 12-01-2009 తేది సోమవారం
నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం,
మడమనూరు గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.
బంధుమిత్రులకు తెలియజేయడమైనది

కుమారులు
[illegible]
[illegible]
మరిది
[illegible]

అక్క
[illegible]
తమ్ముళ్లు
[illegible]
[illegible]
మరిది
[illegible]

శ్రీమతి మారంరెడ్డి ఇందిరమ్మ గారు
స్వర్గీయ మారంరెడ్డి రామిరెడ్డి గారి సతీమణి - మడమనూరు

Registered : RN 1156 / 57

J/Nellore/008/09-11



# చిరు ప్రభంజనం!

నెల్లూరుజిల్లాలో పెను రాజకీయ తుఫాను సృష్టించాడు ప్రజారాజ్యం అధినేత చిరంజీవి. జిల్లా నలుమూలలు తాకుతూ జరిగిన మూడురోజుల పర్యటన నిజంగా సుడిగాలిని తలపింప చేసింది. అదేమి జనం... అదేమి ఉత్సాహం... అదేమి ఉద్వేగం...? ఆయన కనుచూపు సోకితే చాలు, కేరింతలు మిన్ను ముట్టాయి. ఆయన చెయ్యి వూపితే, జనానికి పూనకం వచ్చింది. ఆయన నోరు మెదిపితే చప్పట్లతో భూమి దద్దరిల్లింది. యువతీ యువకుల మీద అయితే చిరంజీవి సమ్మోహనాస్త్రం విసిరాడు. దాని శక్తి అపారం, అనంతం. పాతికేళ్ల లోపు యువతీ యువకులు చిరంజీవి కోసం ఎగబడిన తీరు, పాతికేళ్ల క్రితం ఎన్టీఆర్ చైతన్య రథయాత్రను జ్ఞప్తికి తెచ్చింది.

చిరంజీవికి నెల్లూరుజిల్లా ప్రజానీకం ఈ స్థాయిలో స్వాగతం పలుకుతారని, భూనభోంతరాలు పిక్కటిల్లేట్లు కేరింతలతో ఆదరిస్తారని ఎవరూ వూహించలేదు. ఆయన పార్టీ నేతలకు కూడా అంత ఆశలేదు. గత కొంత కాలంగా చిరంజీవి గ్లామర్ మసకబారిందని, ప్రజారాజ్యం పార్టీ పలచపడిందని వున్న ప్రచారాలే అందుకు కారణాలు. కానీ ఆయన పట్ల జనాదరణ అందరి అంచనాలను తలక్రిందులు చేసింది. ఒక 'మహా' జనప్రభంజనం సృష్టించి వెళ్లాడు చిరంజీవి.

అన్ని రాజకీయ సభల వలె చిరంజీవి కోసం జనాన్ని కొని తీసుక రాలేదు. నెల్లూరు, వెంకటగిరి వంటి చోట్ల జనం రావడానికి వాహనాలు సమకూర్చినా, సూళ్లూరుపేట, గూడూరు వంటి చోట్ల అటువంటి ఏర్పాట్లు ఏవీ లేవు. చాలా నియోజకవర్గాలలో ప్రజారాజ్యం పార్టీకి నాయకత్వ లోపం వుంది. పోటీ చేయడానికి తగిన అభ్యర్థులు కూడా లేరు. జనంతో సంబంధాలు కల్గి, వారిని సమీకరించే అనుభవం, స్థోమత కల్గినవారు అసలే లేరు. అంతా కొత్తగుంపు. రాజకీయ అవగాహన ఇసుమంతైనా లేదు వారిలో. దాదాపుగా అందరు జిల్లా నేతలకు ఈ స్థాయి రాజకీయ సభలు ఏర్పాటు చేయడం కొత్త. పైగా అధికార యంత్రాంగం సహకారం లేదు. సలహాలు చెప్పే వారూ లేరు. అంతా వెతుకులాట. అయినాసరే, చిరంజీవి పట్ల జనంలో వున్న మోహం, మోజు, ఆసక్తి, అభిమానం ఈ లోపాలన్నిటినీ అధిగమించేట్లు చేసింది.

సినీనటుడు కాబట్టి, అందులోనూ మెగానటుడు కాబట్టి, మొదటి సారి చూసే అవకాశం వచ్చినప్పుడు జనం ఇదే తీరులో విగబడతారనే అభిప్రాయం ఒకటి వుంది. చిరంజీవి పెట్టుబడి కూడా ఆ గ్లామరే కాబట్టి, ఆ అభిప్రాయంలో పొరపాటు లేదు. వచ్చిన జనంలో సినీమోజు కల్గిన వారు వున్నప్పటికీ, వచ్చిన వారంతా కేవలం అందుకోసమే వచ్చారనుకోవడం పొరపాటు. చిరంజీవి సభలకు హాజరైన ప్రజలలో రాజకీయ ఆసక్తి స్పష్టంగా కన్పించింది. దీన్ని ఆషామాషీ జన సమూహంగా పరిగణిస్తే, అంతకంటే రాజకీయ తప్పిదం వేరొకటి వుండదు. చిరంజీవిని చూసి సంతృప్తి చెందాలనుకొనేవారితో పాటుగా, చిరంజీవికి ఒక అవకాశం ఇవ్వాలన్న నిబద్ధతతో వచ్చిన జనమూ చెప్పుకోదగిన సంఖ్యలోనే వున్నారు. ఎన్టీఆర్ నాటి రాజకీయ ఉప్పెన సాధ్యం కాకపోయినా, చిరంజీవి ప్రజారాజ్యం ప్రభావం తక్కువగా వుండబోవడం లేదని నిరూపించింది, నెల్లూరుజిల్లా పర్యటన.

చిరంజీవి జిల్లా పర్యటన బాధ్యత మొత్తం ఎమ్మెల్సీ రాఘవేంద్రరెడ్డి, వంకి పెంచలయ్య, వేములపాటి అజయ్ కుమార్ మోశారు. ఆనం వెంకట రమణారెడ్డి, సి.వి.శేషారెడ్డి, ముంగమూరు శ్రీధరకృష్ణారెడ్డి, మేయర్ పులిమి శైలజ, రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బట్టేపాటి నరేంద్రరెడ్డి వంటివారు ఎక్కడికక్కడ ఏర్పాట్ల బాధ్యత తీసుకొని పని చేసినా, మొత్తం మీద పర్యవేక్షణ మాత్రం పైన చెప్పిన ముగ్గురిదే. హైదరాబాద్ నుంచి వచ్చిన పార్టీ పరిశీలకుడు కామినేని శ్రీనివాస్ పై పెత్తనం చేశారు.

4వతేది మధ్యాహ్నం తడ వద్ద మొదలైంది చిరంజీవి సుడిగాలి పర్యటన. రాష్ట్ర సరిహద్దులో డాక్టర్ మిత్రాతో సహా జిల్లా నేతలందరూ ఆయన్ను స్వాగతించారు. పన్నంగాడులో నిప్పో ఓబులరెడ్డి కట్టించిన ఆంజనేయస్వామి విగ్రహానికి దండం పెట్టుకొని, సూళ్లూరుపేటలో చెంగాళమ్మ ఆశీర్వాదం తీసు

తరువాయి 14 పేజీలో

## సభలలో తేడా ఎందువల్ల?

చిరంజీవి జిల్లాలో పాల్గొన్న సభలన్నిటికీ జనం ఒకే తీరులో రాలేదు. ఒక్కొక్క చోట ఒక్కొక్క రకం స్పందన కనిపించింది. అన్నింటిలోకి నెల్లూరు బహిరంగసభ అబ్బా అనిపిస్తే, సూళ్లూరుపేట, కోవూరు సభలు అబ్బే అనిపించాయి. ఈ తేడాకు కారణం ఏమిటన్నది ప్రశ్న. స్థానికంగా ప్రజారాజ్యానికి నాయకత్వ లోపం వున్న చోట సభలు పేలవంగా జరిగాయనుకోవచ్చు. కాంగ్రెస్‌పార్టీ పట్ల, ఎమ్మెల్యేల పట్ల ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వుందనే అభిప్రాయం వున్న చోట మాత్రమే చిరంజీవి సభలు అహో అన్పించేట్లు జరగడం గమనార్హం. రేపటి ఎన్నికల్లో ప్రజాతీర్పుకు దీన్నొక సూచనగా భావించడం పొరపాటు కాబోదు.



చిరంజీవి పాల్గొన్న సభలో అభిమానుల ఆనందహేల.

## మహాబద్ధకం

ఎన్టీఆర్‌కు చిరంజీవికి రాజకీయ శైలిలో చాలా వ్యత్యాసాలున్నాయి. ఎన్టీఆర్‌లో అలసట అన్నది కనిపించేది కాదు. తెల్లవారి ఆరు గంటలకే స్నానపానాదులు పూర్తి చేసుకొని చైతన్య రథం ఎక్కేసేవాడు. అర్ధరాత్రి వరకు ఇక విరామం అన్నదే వుండేది కాదు. మధ్యలో అన్నం ఎప్పుడు తినేవాడో, నిద్ర ఎప్పుడు పోయేవాడో పరమాత్ముడికే ఎరుక. ఒక్కొక్కరోజు వేకువజాము నాలుగు గంటల వరకు జనం మధ్యలోనే గడపక తప్పేది కాదు. అయినా సరే ఆరు గంటలకల్లా తయారు. చిరంజీవి అందుకు పూర్తి విరుద్ధం. మహా బద్ధకస్తుడి వలె వున్నారాయన. పొద్దున పదకొండు లోపల ఎట్టి పరిస్థితులలోను ఆయన యాత్ర మొదలు కావడం లేదు. మధ్యాహ్న భోజన విరామం తప్పనిసరి. మొదటి రోజైతే, మధ్యాహ్నం విశ్రాంతికి మూడు గంటలు తీసుకొన్నాడు. రెండవ రోజుకు జ్వరం పట్టుకొన్నది. ఆయనకు బంతిపూల అలర్జీ వుందట. జనం ఆయన నెత్తిన పూల వర్షం కురిపించడంతో తీవ్రమైన అస్వస్థతకు గురైనాడు. డాక్టర్లు వచ్చి చికిత్స చేసే వరకు ముక్కులు మూసుకపోయి వూపిరాడని అవస్థ అనుభవించాడు.

## నెల్లూరు అభ్యర్థి డాక్టర్ మిత్రా!

నెల్లూరు టౌన్ శాసనసభ నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం అభ్యర్థిగా డాక్టర్ మిత్రా పోటీ చేయడం ఖాయంగా కన్పిస్తున్నది. జిల్లా పర్యటనకు వచ్చిన ఆ పార్టీ అధినేత చిరంజీవి ఈ నిర్ణయం తీసుకొన్నట్లు విశ్వసనీయ సమాచారం. 5తేది ఉదయం గూడూరు ఆదిశంకర ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన పార్టీ నేతల సమావేశంలో సూచనప్రాయంగా ఈ విషయం చెప్పారాయన. ఆ పోటీ నెల్లూరు లోకసభ స్థానానికా లేక శాసనసభకా అన్న సందిగ్ధం ఒకటి నెలకొన్నది. అయితే, మిత్రా ఆంతరంగికుల సమాచారం ప్రకారం, ఆయన నెల్లూరుటౌన్ శాసనసభ స్థానాన్నే ఎంచుకొన్నారని తెలుస్తున్నది.

మిత్రా అభ్యర్థిత్వం కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు రెండింటినీ కలవరానికి గురి చేస్తున్నాయి. మిత్రా స్థానికుడు; అత్యున్నత విలువలు, సభ్యత సంస్కారాలు పాటించే వ్యక్తి. ప్రజా వైద్యశాల స్థాపకుడైన డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి కుమారుడు; కమ్యూనిస్టు మహానేత పుచ్చలపల్లి సుందరయ్య కుటుంబీకుడు. నెల్లూరు నగరంలో అడుగడుగునా మిత్ర

తరువాయి 14వ పేజీలో

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.